ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.07-06-2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2025 విపత్తు నివారణ మౌలిక సదుపాయల సదస్సులో ఆఫ్రికన్ యూనియన్ చేరడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు హర్షం వ్యక్తం చేశారు.
2. రైతుల అభివృద్ధి, రైతుల సుసంపన్నతపై దేశం అభివృద్ధి ఆధారపడి ఉంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.
3. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ లో కీలక భూమిక పోషించిన అధికారులను హోంమంత్రి అమిత్ షా అభినందించారు.
4. పరాజయాలపై సమీక్ష నిర్వహించుకోకుండా, రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేయడం సరికాదని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు.

----------------------------

**PM-CDRI**

2025 విపత్తు నివారణ మౌలిక సదుపాయల సదస్సులో అఫ్రికన్ యూనియన్ చేరడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు హర్షం వ్యక్తం చేశారు. సదస్సును ఉద్దేశించి మోదీ ఈ రోజు వీడియో సందేశం ద్వారా ప్రసంగిస్తూ కార్యాచరణ చేయగలిగిన కార్యక్రమాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అబివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక సాయం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అభివృద్ధి చెందుతున్న చిన్న ద్వీప దేశాలకు ప్రత్యేక శ్రద్ధ అసరమని... వాటిని పెద్ద సముద్ర తీర దేశాలుగా పరిగణించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ బలోపేతం చేస్తూ సమయానుకూల నిర్ణయాలు తీసుకుని చివరి ప్రాంతాలకు సమాచారం చేరవేయవచ్చునని చెప్పారు. సదస్సులో సంబంధిత

విషయాలపై చర్చలు జరపగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమాన్యూల్ మాక్రాన్ సహకారం పట్ల మోదీ ధన్యవాదాలు తెలిపారు. సదస్సు మొదటి సారి ఫ్రాన్స్ లో జరుగుతోంది.

**------------ బైట్ నరేంద్ర మోదీ ---------**

**NSD**

----------------------

## EVE. SHIVRAJ CHOUHAN-VISIT

రైతుల అభివృద్ధి, రైతుల సుసంపన్నతపై దేశం అభివృద్ధి ఆధారపడి ఉంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ లో భాగంగా శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు, సలహాలు రైతులు పాటించి తమ పనుల నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. మధ్యప్రదేశ్ లోని షియోర్ కార్యక్రమంలో చౌహాన్ ఈ రోజు మాట్లాడారు..

**----------- బైట్ శివరాజ్ సింగ్ చౌహాన్ ---------**

ఈ కార్యక్రమంలో 51 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మధ్య ప్రదేశ్ లో 2018 ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకంలో లబ్దిదారులైన రైతుల ఇళ్ల నిర్మాణానికి చౌహాన్ ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 9 వేల 424 కోట్ల రూపాయలతో 7లక్షల 85 వేల 356 ఇళ్ల నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమోదం తెలిపినట్లు చెప్పారు.

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాది హామీ పథకం కింద మధ్యప్రదేశ్ లో కార్మిక బడ్జెట్ ఈ సంవత్సరం 6 వేల 263 వేల కోట్ల రూపాయలు అని చౌహాన్ చెప్పారు. మహిళల సాధికారతకు లక్ పతి దిది యోజన పథకాన్ని ప్రభుత్వం త్వరితగతిన విస్తరిస్తుందని పేర్కొన్నారు. ఆజివికా మిషన్ కింద ఇప్పటివరకు 1.48 కోట్లకు పైగా మహిళలు ఆర్థికంగా స్వాలంభన పొందారని మంత్రి అన్నారు.

**NSD**

---------------------

**PM - RAJNATH SINGH**

భారతదేశంపై దాడి చేయాలనుకునే వారికి గట్టిగా సమాధానం చెబుతామని, తీవ్రవాదులను, వారిని ప్రోత్సహించిన వారినీ కూడా ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హెచ్చరించారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఒక వార్తాపత్రికలో రాసిన అంశాన్ని ఉటంకించిన మోదీ.... భారతదేశం సరిహద్దు ఆవల నుంచి వచ్చే తీవ్రవాదాన్ని సహించేది లేదని పునరుద్ఘాటించారు. రాజనాధ్ పత్రిక వ్యాసంలో రాస్తూ ... పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదంపై భారతదేశం ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించబోదని, అటువంటి వాటికి సరియైన సమాధానం చెబుతుందని హామీ ఇచ్చారు. చర్చలు- ఉగ్రవాదం ఒకేసారి ఉండబోవని చెప్పిన రాజనాధ్... భవిష్యత్తులో పాకిస్తాన్ తో జరిపే చర్చల్లో కేవలం తీవ్రవాదంపై, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ పై మాత్రమే ఉంటాయని అన్నారు. పాకిస్తాన్  కరుడు కట్టిన తీవ్రవాదులైన హాఫీజ్ సయీద్, మసూద్ అజర్ లను వెంటనే అప్పగించాలని పేర్కొన్నారు. తీవ్రవాదం కేవలం భారత దేశ సమస్య మాత్రమే కాదని, ఇది ప్రపంచ సమస్య అని కూడా ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు. ఉగ్రవాద వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రపంచ దేశాలు విడివిడిగా కాకుండా ఒక్కటిగా నిలవాలని అన్నారు.  ఉగ్రవాదులను నిర్మూలించేందుకు 5 సూచనలను రాజనాధ్ చేశారు. ఉగ్రవాద పదాన్ని నిర్వచిస్తూ ఉగ్రవాద సంస్థలకు నిధుల అందకుండా చేయాలని కోరారు. పొరుగుదేశాలలో అస్థిరతకు ప్రయత్నించే దేశాల ప్రయత్నాలను నిరువరించాలని ఆ వ్యాసం ద్వారా కోరారు.

**NSD**

---------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------

**SHAH-NAXAL OP OFFICERS**

నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ లో కీలక భూమిక పోషించిన అధికారులతో హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమై చారిత్రాత్మక విజయానికి వారికి అభినందనలు తెలిపారు. నక్సలిజం నుండి మన దేశాన్ని విముక్తి కలిగించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సామాజిక మాధ్యమం ద్వారా అమిత్ షా చెప్పారు. నక్సల్స్ ఆపరేషన్ విజయవంతం కావడానికి కృషి చేసిన జవాన్లను త్వరలోనే ఛత్తీస్ గఢ్ వెళ్లి కలుస్తానని అమిత్ షా తెలిపారు.

**NSD**

**----------------------**

**NADDA-GANDHI**

గత సంవత్సరం జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు పై తప్పుడు కథనాలను రాహుల్ గాంధీ చెబుతున్నారని బిజెపి అధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికలపై రాహుల్ గాంధీ ఒక పత్రికకు రాసిన వ్యాసం పై నడ్డా సామాజిక మాధ్యమం ద్వారా స్పందించారు. ఎన్నికలపై రాహుల్ సత్య దూరమైన మాటలు చెబుతున్నారని అన్నారు. ఎన్నికల పరాజయాలపై సమీక్ష నిర్వహించుకోకుండా రాహుల్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు . సంస్థలపై ఆరోపణలు చేస్తూ వాటి ప్రతిష్టను తగ్గిస్తున్నారని నడ్డా చెప్పారు. కాగా, గడిచిన ఏడాది ఎన్నికలు రిగ్గింగ్ ప్రజా స్వామ్యానికి ప్రతిరూపమని రాహుల్ గాంధీ ఒక పత్రికలో వ్యాసం రాసారు.

**NSD**

**---------------------**

**EC RAHUL GANDHI**

కాగా రాహుల్ గాంధీ ఒక పత్రికకు రాసిన వ్యాసం పట్ల కేంద్ర ఎన్నికలం సంఘం స్పందించింది. ఎన్నికల ఓటరు జాబితా పై ఆరోపణలు చట్ట వ్యతిరేకమైనవని ఎన్నికల సంఘం పేర్కొంది. ఓటర్ల జాబితా అవకతవకల ఆరోపణలను ఎన్నికల సంఘం నిరాకరిస్తూ ఒక ప్రకటనను విడుదల చేసింది. గడిచిన సంవత్సరం డిసెంబర్ 24ననే కాంగ్రెస్ పార్టీ ఆరోపణలపై తాము సమాధానం తెలిపామని సంబంధిత వివరాలను అందించామని, అవి ఇప్పటికి కమిషన్ వెబ్ సైట్ ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది. పదేపదే ఆరోపణలు చేస్తున్నారని భారత దేశ ఎన్నికలు పారదర్శకంగా చట్టబద్ధంగా జరుగుతున్నాయని ప్రపంచ దేశాలు, మన ఎన్నికలను గమనిస్తున్నాయని ఆ ప్రకటనలో తెలిపింది.

**NSD**

----------------------

**ALL PARTY DELEGATION**

ఆపరేషన్ సిందూర్ అనంతరం ఉగ్రవాదాన్ని భారత్ ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించబోదని చెబుతూ వివిధ దేశాల్లో అఖిలపక్ష బృందాలు పర్యటిస్తున్నాయి. బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలోని బృందం బెర్లిన్ లో వివిధ ఉన్నతస్థాయి అధికారులతో సమావేశమై ఉగ్రవాదంపై భారత్ విధానాన్ని స్పష్టం చేసింది. అణు బెదిరింపులను అడ్డం పెట్టుకుని సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్నారని భవిష్యత్ లో ఇలాంటి చర్యలను ఆమోదించబోమని బృందం జర్మనీలోని వివిధ స్థాయి నాయకులకు స్పష్టం చేసింది. భారత విధానానికి జర్మనీ మేధావులు తమ మద్దతు తెలిపారు.

**NSD**

----------------------

**JITENDRA FRANCE**

సముద్రాలపై అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు ఉన్నత స్థాయి బృందానికి నాయకత్వం వహిస్తూ సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు ఫ్రాన్స్ బయలుదేరి వెళ్లారు.

అంతర్జాతీయ సముద్రాల సమావేశాలు రేపటి నుంచి ఈ నెల 13 వరకు తీర పట్టణమైన నైస్ లో జరుగుతాయి. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో వివిధ దేశాల నేతలు, శాస్త్రవేత్తలు, విధాన రూపకర్తలు తదితరులు పాల్గొని స్థిరమైన సముద్ర పాలన, సముద్రాల సంరక్షణ కోసం చేపట్టబోయే చర్యల గురించి చర్చించనున్నారు. ఈ పర్యటన ద్వారా సముద్ర సుస్థిరత, సహకారం పై భారత్ అంతర్జాతీయ ఆలోచనలు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిబద్ధతను తెలియచేస్తుంది. డా. జితేంద్ర సింగ్ రానున్న నాలుగు రోజుల్లో వివిధ దేశాల మంత్రులతో ద్వైపాక్షిక చర్చలలో పాల్గొంటారు.

**NSD**

**----------------------**

**DAY IMD-WEATHER**

మధ్య మహారాష్ట్ర, మర్వాడా, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలో ఈ రోజు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈశాన్య రాష్ట్రాల్లో రాగల ఏడు రోజుల్లో కూడా వర్షాలు కురుస్తుంటాయని అధికారులు తెలిపారు. కోస్తా ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ, కర్ణాటకలలో ఈ నెల 10వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. రాజస్థాన్, పంజాబ్, హర్యానాలో రేపటి నుంచి వేడిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**----------------------**

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-------------

**KGS EP-I 07-06-2025**

**PM-CDRI**

Prime Minister Narendra Modi today expressed happiness over the African Union joining the Conference on Disaster Resilient Infrastructure 2025 (CDRI). Addressing the International Conference on Disaster Resilient Infrastructure 2025 through a video message, the Prime Minister stressed the need to design actionable programmes and ensure that developing nations have access to finance. He further emphasized to consider small island developing states as large ocean countries due to their vulnerability as they deserve special attention. He asserted that strengthening early warning systems and coordination is crucial as it helps timely decisions and effective last-mile communication. He hoped that the discussion in this conference will consider these aspects. Prime Minister Modi also thanked French President Emmanuel Macron for their support. This Conference is being held in France for the first time.

**BYTE- NARENDRA MODI**

**https://x.com/PMOIndia/status/1931270033281323404**

**AKSHIT/1455**

**EC RAHUL GANDHI**

Election Commission has termed Congress leader Rahul Gandhi's claims over Maharashtra assembly polls as unsubstantiated and termed his allegations against the Electoral Rolls of Maharashtra as affront to the rule of law. In a statement, the EC said that trying to defame the Commission by saying that it is compromised after any unfavourable verdict by the voters, is completely absurd. It said, it had brought out all facts regarding the allegations in its reply to Congress party on 24th December last year itself, which is available on the Commission's website. The poll body said these facts are being completely ignored while raising such issues again and again. It said all Indian elections are held as per Law and the scale and accuracy with which elections are held in India are widely acclaimed across the world.

Election Commission said any misinformation being spread is not only a sign of disrespect towards Law, but also brings disrepute to the representatives appointed by their own political party. It said this demotivates lakhs of election staff who work untiringly and transparently

during elections.

<><>Suparna/1749 hrs

**KGS** **EP I**
**7.6.25**

**ALL PARTY DELEGATION**

The all-party Parliamentary delegation led by BJP MP Ravi Shankar Prasad met with senior representatives from German Government, Parliament and Think-Tanks in Berlin to convey India's principled position of 'Zero-Tolerance against Terrorism' and its strategy to tackle cross-border terrorism. The delegation also briefed the German counterparts and interlocutors about Operation Sindoor, which was India’s firm, precise, targeted and non-escalatory response to the terror attack.

The delegation interacted with senior members of German Parliament active in the fields of foreign policy and international affairs and a leading think-tank in Germany, the Konrad Adenauer Stiftung. Concluding the day’s engagements, the delegation also had an interaction with representatives from leading German think-tanks and eminent personalities at a reception hosted by Ambassador of India to Germany, Ajit Gupte. During the interactions, the delegation emphasised that nuclear blackmail should not be allowed as a cover for terrorism and discussed India's strategy against cross-border terrorism in future.

German interlocutors expressed support for India’s stance, with a shared recognition of the urgent need for the international community to come together in the fight against terrorism. They also discussed India-Germany cooperation in the field of Defence, Security and Counter-Terrorism as part of deepening Strategic Partnership between the two countries.

**<><>Suparna/1703 hrs**

**KGS** **EP-I**
**07.06.2025**

**SHAH-NAXAL OP OFFICERS**

Home Minister Amit Shah met the officers who played an instrumental role in recent anti-Naxal operations in New Delhi and congratulated them on their historic success. In a social media post, Mr. Shah today stated that the government is determined to free India from the scourge of Naxalism. Mr. Shah said he will soon visit Chhattisgarh and meet the soldiers who made these operations successful.

**PRIYA/1702HRS**

**SANT DP-I 07-06-2025**
**DAY IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Madhya Maharashtra, Marathwada, Nagaland, Manipur, Mizoram and Tripura today. According to IMD, rainfall activity over the Northeast region is likely to continue for the next seven days. More from our correspondent

**V/C-BHANU**

***The Met Department predicted heavy rainfall over Manipur, Mizoram and Tripura during from the 9th of this month while similar conditions will prevail over Arunachal Pradesh, Assam and Meghalaya durng from the 10th of this month. Further, rainfall accompanied by thunderstorms, gusty winds and lightning are expected over Southern Peninsular India in Coastal Andhra Pradesh, Telangana, Rayalaseema and Karnataka till the 10th of this month. Similar conditions are expected over Northeast and Central India in Vidarbha, Chhattisgarh and Odisha till the 10th of this month as well. The IMD added that heat wave conditions are likely to prevail over West Rajasthan from tomorrow and over Punjab, Haryana***
***Chandigarh, Delhi, south Uttar Pradesh, north Madhya Pradesh from the 9th of this month.***

**BHANU/AKSHIT/1338**

**KGS : PAWAN EP-I 07.06.2025**

**EVE. SHIVRAJ CHOUHAN-VISIT**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan said that making India a developed country depends on improving farming and making farmers more prosperous. He encouraged farmers to make the most of the Vikasit Krishi Sankalp Abhiyan by listening to scientists and using their advice to improve their work. He was speaking at a programme in Sehore, Madhya Pradesh today.

At the event, development projects worth over 51 crore rupees were launched. Mr. Chouhan also approved building houses for all families listed in the Pradhan Mantri Awas Yojana Gramin 2018 (Awas Plus list) in Madhya Pradesh. He said that Prime Minister Narendra Modi has approved the construction of 7,85,356 houses, with about 9,424 crore rupees to be spent on the project.

The Minister also announced a labour budget of 6,263 crore rupees for Madhya Pradesh under MNREGA this year. He shared that the government is quickly expanding the Lakhpati Didi Yojana, aimed at empowering women. He said, so far, over 1.48 crore women have become financially strong under the program, which is part of the Ajeevika Mission.

<><><>

**SANJEEV SHARMA/BHOPAL/MAIL/1525 HRS**

**KGS EP-I 07.06.2025**
**PM - RAJNATH SINGH**

Prime Minister Narendra Modi today said that any attack on India will be met with a strong response and no distinction will be made between terrorists and their perpetrators. Mr Modi said this while sharing an article penned by Defence Minister Rajnath Singh for a news daily, reaffirming India's zero-tolerance for cross-border terrorism.

In his article, the Defence Minister laid out India's position of zero-tolerance of Pak-sponsored terrorism and assured retaliation against it. Mr Singh highlighted that talks and terrorism cannot go hand-in-hand. Any future dialogue with Pakistan will focus solely on terrorism and Pakistan-occupied Kashmir. Mr Singh mentioned that if Pakistan is serious, it must hand over UN-designated terrorists like Hafiz Saeed and Masood Azhar. He further added that terrorism is not just an Indian problem; it's a global

problem. To effectively dismantle terrorist networks, the world needs to move beyond piecemeal efforts. The Minister also suggested five ways the global community can fight terror including defining the term 'terrorism', freeze finances of terrorist organisations and its sponsors, and calling out countries that use surrogates to destabilise their neighbourhood.

**<><>ADARSH/1632**

**KGS** **EP-I**
**07.06.2025**

**NADDA-GANDHI**

BJP President JP Nadda has accused Congress leader Rahul Gandhi of manufacturing fake narratives after losing election after election. In a social media post, Mr Nadda referred to an opinion piece written by Mr. Gandhi in a news daily, accusing the Congress leader of lying about the Maharashtra elections. Mr. Nadda claimed that instead of introspecting after poll defeats, Mr. Gandhi cooks up bizarre conspiracies. The BJP president accused him of defaming institutions with zero proof.

In his opinion piece, Mr Gandhi had claimed that Maharashtra assembly elections last year were a blueprint for rigging democracy.

**PRIYA/SUPARNA/1619HRS**

**KGS**

**EP I**

**7.6.25**

**JITENDRA FRANCE**

Earth Sciences Minister Dr Jitendra Singh today left for France leading a high-level Indian delegation at the International Meet on Oceans. The United Nations Ocean Conference is being held from tomorrow to 13th of this month at the coastal city of Nice. The high-level international gathering will bring together leaders, scientists, policymakers, and civil society actors from across the globe to discuss sustainable ocean governance and concrete actions for the health of the world's oceans. The Minister's visit to France marks a significant step by government as it would reiterate Prime

Minister Narendra Modi’s commitment to India’s global engagement on ocean sustainability and marine cooperation. Over the next four days, he will participate in bilateral meetings with Ministers from key partner countries, deliver India’s national statement at the UNOC plenary and engage in crucial policy dialogues on ocean action.

**<><>Suparna/1456 hrs**